క్లుప్తంగా

అయ్యప్ప మాలధారణలు ప్రారంభం



నార్కట్‌పల్లిలో అయ్యప్ప మాల వేస్తున్న గురుస్వాములు

నార్కట్‌పల్లి : కార్తీక మాసం ప్రారంభం కావడంతో అయ్యప్పస్వామి మాలధారణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో పలువురు అయ్యప్ప మాల ధరించారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు వందల మంది అయ్యప్ప మాల వేసుకున్నారని తెలిపారు.

ఎన్జీ కళాశాలలో పుస్తక సమీక్ష

రామగిరి(నల్లగొండ) : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎన్జీ కళాశాల లైబ్రరీలో బుధవారం పుస్తక సమీక్ష నిర్వహించారు. కళాశాలకు చెందిన తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.దీపిక పుస్తక పఠనం విధానాన్ని విద్యార్థులకు వివరించారు. డాక్టర్ వెల్దండి శ్రీధర్ పుస్తక రచన శైలి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ ఏ.దుర్గాప్రసాద్, సిబ్బంది మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డుగా వస్తున్నందున వాటిని కొట్టే పనులు జరుగుతుండడంతో గురువారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టు, కలెక్టర్ బంగ్లా, ప్రకాశం బజార్, జెడ్పీ ఆఫీస్, రిజిస్ట్రేషన్ ఆఫీస్, మున్సిపాలిటీ, ఆర్టీసీ కాలనీ, శ్రీనివాసకాలనీ, బస్టాండ్, రామ్‌నగర్, బీటీఎస్, మహిళా ప్రాంగణం, మిర్యాలగూడ రోడ్డు, శాంతినగర్, హైదర్‌ఖాన్‌గూడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ అధ్యాపకుడికి డాక్టరేట్



డాక్టర్ చెనగోని నిరంజన్

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంగ్లిష్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న చెనగోని నిరంజన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఏ స్టడీ ఆఫ్ లెర్నర్స్ ఇన్ పాలిటెక్నిక్ కాలేజెస్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని నిరంజన్ సమర్పించారు. ఈ విద్యా సంవత్సరం కళాశాలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు కె.అశోక్ జేఎన్‌టీయూ నుంచి, కెమిస్ట్రీ అధ్యాపకురాలు పి.జ్యోతి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఒకే సంవత్సరంలో ముగ్గురు అధ్యాపకులు డాక్టరేట్ అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ పి.జానకిదేవి, వివిధ శాఖల ఇన్‌చార్జ్‌లు బి.శ్యామ్‌రాజ్, ఎస్‌వీఆర్ ప్రసాద్, టి.సుధాకర్, ఆర్.చంద్రశేఖర్‌లు అభినందనలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ క్రైం : తొమ్మిది నెలల పాటు 217 మంది కానిస్టేబుళ్లకు మెస్ నడిపెందుకు టెండర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీ అపూర్వరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ పట్టణంలో డీటీసీ కేంద్రంలో ఈ నెల 19 నుంచి దరఖాస్తు ఫారాలు పొందాలని, 25 లోపు టెండర్ దరఖాస్తు అందజేయాలని సూచించారు. డిసెంబర్ 8న వివరాలు వెల్లడిస్తామన్నారు. వివరాల కోసం డీటీసీ వైస్ ప్రిన్స్‌పాల్, డీఎస్పీ విఠల్‌రెడ్డి 8712670210, సీఐ ఆదిరెడ్డి 8712670167 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

శాలిగౌరారం : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేవిధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని మండల విద్యాధికారి ఎం.నాగయ్య అన్నారు. మండలంలోని పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాలలను బుధవారం జిల్లాస్థాయి ఉన్నతి, పర్యవేక్షణ అధికారుల బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధనను బృందం సభ్యులు పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందుల సైదులు పాల్గొన్నారు.

కుల గణన చేపడతామని ప్రకటించాలి

మిర్యాలగూడ టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణలోనూ బీసీ కుల గణన చేపడతామని అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్తాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల్లో బీసీ కుల గణన ప్రక్రియను ప్రారంభించడం హర్షణీయమన్నారు.

పోటీలో నిలిచిన అభ్యర్థులు వీరే..

- నల్లగొండ నియోజకవర్గంలో 31 మంది..
- నకిరేకల్‌లో 23 మంది..
- మునుగోడులో 39 మంది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం

నల్లగొండ : నల్లగొండ నియోజకవర్గ బరిలో 31 మంది రంగంలో నిలిచారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు కావడంతో మొత్తం 36 మంది అభ్యర్థుల్లో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మొత్తం 39 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. స్క్రూటినీలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అందులో జన శంఖారావం పార్టీ అభ్యర్థి జనగాం అంజయ్య, స్వతంత్ర అభ్యర్థులు కందిమల్ల నరేందర్‌రెడ్డి, గులాం సుభానిల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. బుధవారం నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి కొండేటి మల్లయ్య, బీఎస్పీ అభ్యర్థి కోమటిరెడ్డి సాయి తేజరెడ్డిలతోపాటు, నందదీపం వేణుమాధవ్, వడ్డెబోయిన సైదులు, రేఖల సైదులు అయిదుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు..

1.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(కాంగ్రెస్ పార్టీ), 2.కంచర్ల భూపాల్‌రెడ్డి (బీఆర్ఎస్), 3.మాదగాని శ్రీనివాసగౌడ్ (బీజేపీ), 4.ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి (సీపీఎం), 5.కంచర్ల ఆనంద్‌రెడ్డి (అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ ఆఫ్ రిఫార్మ్స్ పార్టీ), 6.గోపాలస్వామి దేశగాని (జనతా కాంగ్రెస్ పార్టీ), 7. చెడుబుద్ధి రమేష్ (ప్రజా ఏక్తా పార్టీ), 8.తవిటి సంతోష (నవ రంగ్ కాంగ్రెస్ పార్టీ), 9. పగడాల భిక్షపతి (భారత చైతన్య యువజన పార్టీ), 10. పిల్లి రామరాజు యాదవ్ (ఆలిండియా ఫార్వర్డు బ్లాక్ పార్టీ), 11.పుల్లెంల శంకరయ్య (ధర్మ సమాజ్ పార్టీ), 12.మెరుగు వెంకటేశ్వర్లు (యుగ తులసి), 13.కోటి నూనె (స్వతంత్ర అభ్యర్థి), 14.కందిమల్ల భాస్కర్ (ఇండిపెండెంట్), 15.గూడపూరి సంజీవ (ఇండిపెండెంట్), 16.గోలి సైదులు (ఇండిపెండెంట్), 17.గండికోట వెంకట లక్ష్మణ్ (ఇండిపెండెంట్), 18.గుంటోజు వెంకటాచారి (ఇండిపెండెంట్), 19.చొల్లేటి ప్రభాకర్ (ఇండిపెండెంట్), 20.చింతకింది స్వామి కుమార్ (ఇండిపెండెంట్), 21.జెనిగల రాములు (ఇండిపెండెంట్), 22.పన్నీరు యాదయ్య (ఇండిపెండెంట్), 23.పొట్టబత్తుల సైదులు (ఇండిపెండెంట్), 24.పాలిసెట్టి వెంకటేశ్వర్లు (ఇండిపెండెంట్), 25.మహ్మద్ మాజీద్ (ఇండిపెండెంట్), 26.మారం వెంకటరెడ్డి(ఇండిపెండెంట్), 27.మహ్మద్ నజీర్ (ఇండిపెండెంట్), 28. వల్కి క్రాంతికుమార్ (ఇండిపెండెంట్), 29.సైదా అఫ్రోజ్ (ఇండిపెండెంట్), 30.సూరారపు పరమేష్ (ఇండిపెండెంట్), 31.సోమారపు సత్యనారాయణ (ఇండిపెండెంట్).

నామినేషన్ ఉపసంహరించుకున్న 11 మంది అభ్యర్థులు

చండూరు : సాధారణ ఎన్నికల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు 51 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించగా సరైన పత్రాలు లేని కారణంగా పందుల పాండరి నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. నామినేషన్ ఉపసంహరణకు చివరిరోజు అయిన బుధవారం 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.దామోదర్‌రావు తెలిపారు. 39 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలువనున్నారు. నామినేషన్ ఉపసంహరించుకున్న వారిలో బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి, స్వతంత్ర అభ్యర్థులు లింగాల శ్రీనివాస్, సిలువేరు మల్లయ్య, నూనె కోటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బేరి వెంకటేశ్, మర్రి రామస్వామి, దుడుకు లక్ష్మీనారాయణ, బొల్గూరి కిరణ్‌కుమార్, మెగావత్ గణేశ్, ఉప్పునూతల ఉపేందర్ తదితరులు ఉన్నారు. కాగా బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి కార్యకర్తలకు ఎలాంటి సమాచారం లేకుండానే తన నామినేషన్ ఉపసంహరించుకోవడం చర్చనీయాంశమైంది.

మునుగోడు నియోజకవర్గంలో..

1.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి(బీఆర్ఎస్), 2.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(కాంగ్రెస్), 3.చలమల్ల కృష్ణారెడ్డి(బీజేపీ), 4.దోనూరి నర్సిరెడ్డి(సీపీఎం), 5.అవ్వారు వేణు కుమార్ (ఇండిపెండెంట్), 6.ఏర్పుల గాలయ్య(డీఎస్పీ), 7.ఏలే వెంకటేశం (భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ), 8.కట్ట ప్రభాకర్ రెడ్డి (అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫామ్స్ పార్టీ), 9.కర్నాటి వెంకటయ్య గౌడ్ (సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా), 10.కొలిశెట్టి శివకుమార్ (యుగ తులసీ), 11.కంభంపాటి సత్యనారాయణ (ఇండిపెండెంట్), 12.జింకల కృష్ణ (తెలంగాణ రాజ్యసమితి), 13.నరసింహ గిరి (బహుజన రిపబ్లిక్ సొసైటీ పార్టీ), 14.నూనె సురేష్ (విద్యార్థుల రాజకీయ పార్టీ),15.బొల్లెపల్లి నరేష్ (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ), 16.అచ్చన శ్రీనివాసులు (భారత చైతన్య యువజన పార్టీ), 17.ఆరూరి వెంకటేశ్వర్లు (ఇండిపెండెంట్),18.ఆంగోతు సికిందర్(ఇండిపెండెంట్), 19.పూదరి మల్లేశం (ఇండిపెండెంట్), 20.కరంటోతు చందర్ (ఇండిపెండెంట్), 21. కిన్నెర యాదయ్య(ఇండిపెండెంట్), 22.కొత్త వెంకటయ్య(ఇండిపెండెంట్), 23.కోరే యాదయ్య(ఇండిపెండెంట్), 24.గాలంక విజయ్ కుమార్(ఇండిపెండెంట్), 25.చెరుకు శివకుమార్ (ఇండిపెండెంట్), 26.దేపావత్ పరుశురాం(ఇండిపెండెంట్), 27.వేముల నరేందర్(ఇండిపెండెంట్), 28.నర్రి స్వామి (ఇండిపెండెంట్), 29.పల్లెటి వినోద్ కుమార్(ఇండిపెండెంట్), 30.బుషిపాక వెంకటయ్య (ఇండిపెండెంట్), 31.భీమనపల్లి వెంకటరమణ (ఇండిపెండెంట్), 32మాదగాని వెంకటేశ్వర్లు (ఇండిపెండెంట్), 33.మెగావత్ చందు(ఇండిపెండెంట్), 34మొద్దు కుమార్ (ఇండిపెండెంట్), 35.ఎర్ర పరమేష్ (ఇండిపెండెంట్), 35.వంగాల వెంకటరెడ్డి(ఇండిపెండెంట్), 36.సత్యనారాయణ రాపోలు (ఇండిపెండెంట్), 37.అంతటి సీనయ్య (ఇండిపెండెంట్), 39.అంతటి హరి ప్రసాద్ గౌడ్ (ఇండిపెండెంట్).

నకిరేకల్‌లో ఎనిమిది మంది ఉపసంహరణ

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ మంగళవారం ముగిసింది. మొత్తం 33 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్లను స్క్రూటినీలో తిరస్కరించారు. మొత్తం 31 మంది అభ్యర్థులు ఉండగా వీరిలో ఎనిమిది మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లు ఉపసంహరించుకున్నారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో దైద రవీందర్, రేఖల సైదులు, చినేని జానయ్య, ఏర్పుల నరేష్, చినేని లక్ష్మయ్య, పెరిక వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రామలింగయ్య, కడియం సుహాసిని ఉన్నారు. మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఐదుగురు గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభ్యర్థులు కాగా మిగతా 18 మంది రిజిస్టర్ కాబడిన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఉన్నారు. మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు. 1.బొజ్జ చిన వెంకులు (సీపీఎం), 2.చిరుమర్తి లింగయ్య (బీఆర్ఎస్), 3.నకిరేకంటి మొగిలయ్య (బీజేపీ), 4.మేడి ప్రియదర్శిని రాణి (బీఎస్పీ), 5.వేముల వీరేశం (కాంగ్రెస్), 6.నూనె వెంకటస్వామి (బీఎల్ఎఫ్), 7.పురం సంతోష్ కుమార్ (మన తెలంగాణ రాష్ట్రీయ సమాఖ్య), 8.మేడి నరేష్ (సోషల్ జస్టిక్ పార్టీ ఆఫ్ ఇండియా), 9.మేడి సంతోష్ (తెలంగాణ రిపబ్లికన్ పార్టీ), 10.పందిరి విజయ్‌కుమార్ (యుగ తులసి పార్టీ), 11.పూర వేణు (జన శంఖారావం), 12.యాతాకుల వెంకన్న (ధర్మ సమాజ్ పార్టీ), 13. కట్ట శ్రీనివాస్ (ఇండిపెండెంట్), 14.కదిరే కిరణ్‌కుమార్ (ఇండిపెండెంట్), 15బోడ అశ్విన్‌కుమార్ (ఇండిపెండెంట్), 16. గంటిపాక స్వామి (ఇండిపెండెంట్), 17. పనికేర లోకేష్ (ఇండిపెండెంట్), 18.పెదమాయ మధు (ఇండిపెండెంట్), 19.బందారి రాజు (ఇండిపెండెంట్), 20.సింగపాక సురేష్ (ఇండెపెండెంట్), 21.కుందుకురి నరేష్ (ఇండిపెండెంట్),22. కోమ్ము శోభారాణి (ఇండి పెండెంట్), 23.చింతమల్ల రాంబాబు (ఇండిపెండెంట్)

పోలీసుల కవాతు



చండూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చండూరు : ప్రజలు నిర్భయంగా వెళ్లి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని చండూరు సీఐ వెంకటయ్య కోరారు. బుధవారం కేంద్ర బలగాలతో కలిసి చండూరు పట్టణ కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నియమావళిని అందరూ తూచా తప్పకుండా పాటించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి ఉపసంహరణపై ఆందోళన

చండూరు : మునుగోడు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి నామినేషన్ ఉపసంహరణ బుధవారం ఒక్కసారిగా సంచలనం రేకెత్తించింది. పార్టీ శ్రేణులకు తెలియకుండా ఉపసంహరణ చేసుకోవడంపై కార్యకర్తలు తీవ్రంగా మండిపడుతున్నారు.

నగదు పట్టివేత

కట్టంగూర్ : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బును తరలిస్తున్న ఓ వ్యక్తి నుంచి రూ.80,300 లను బుధవారం కట్టంగూర్‌లో పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. జాతీయ రహదారిపై ఎస్‌ఐ రాజు తన సిబ్బందితో నల్లగొండ క్రాస్‌రోడ్డ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. విజయవాడ నుంచి హైదరాబాదుకు ఇన్నోవా వాహనంలో వెళ్తున్న వ్యక్తి నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.80,300 నగదును స్వాధీనం చేసుకొని డీటీఓకు అప్పజెప్పినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపాలి

- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి

కనగల్ : బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించే సమయం దగ్గరలోనే ఉందని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ మండలంలోని దర్వేశిపురం, మంచినీళ్లబావి, చర్లగౌరారం, కన్నెబావితండా, ఇస్లాంనగర్, తేలకంటిగూడెం, తిమ్మన్నగూడెం, శేరిలింగోటం, బాబాసాహెబ్‌గూడెం, చెట్లచెన్నారం, చినమాదారం, తంగళ్ళ వారిగూడెం, ఇరుగంటిపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచి మీ గ్రామాలకు మంత్రి లేదా సీఎం హోదాలో వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, భారతవెంకటేశం, గుండెబోయిన భిక్షం, గోలి జగాల్‌రెడ్డి, కేసాని వెంకట్‌రెడ్డి, కుసుకుంట్ల రాజిరెడ్డి, చిదేటి వెంకట్‌రెడ్డి, చిలకరాజు వెంకన్న, పోషమల్ల లింగయ్య, దేప నరేందర్ రెడ్డి, దేప కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే రాజీనామా

- మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి : మునుగోడు ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవిని ఈ ప్రాంతం అభివృద్ధి కోసం రాజీనామా చేశానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండలంలోని నేరళ్ళపల్లి, దామెర, నేవిళ్ళగూడెం, చిట్టంపహడ్, వడ్డెపల్లి, స్వాములవారి లింగోటం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య పాల్గొన్నారు. మేళ్ళవాయి, కేతపల్లి గ్రామాల సర్పంచ్‌లు గుండెబోయిన మైభమ్మ, కొరే హేమలతయాదయ్య, బడాతీమ్మాపురం ఎంపీటీసీ అన్నెపాక సరితకిరణ్‌తోపాటు 300 మందికి పైగా జెడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి

మర్రిగూడ : మండలంలోని రాజాపేటతండాకు చెందిన మాజీ ఎంపీటీసీ రమావత్ భీమానాయక్ బుధవారం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు పలువురు బంజారా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, కోశాధికారి కొట్టం శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి సిద్ధపురం జంగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఈసం సుందర్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్

మునుగోడు : పులిపలుపుల గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ పందుల మారయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణిరవి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో బుధవారం పందుల మారయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్టీ పులిపలుపుల గ్రామశాఖ అధ్యక్షుడు కంభంపాటి సైదులు, వార్డు సభ్యులు కంభంపాటి మమతజానయ్య, గోపనబోయిన భానుప్రసాద్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, వైస్ ఎంపీపీ అనంత వీణలింగస్వామి, దోటి నారాయణ, జంగిలి నాగరాజు శీలం జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్నగౌడ్, దామెర యాదయ్య, ఎరెడ్ల నారాయణరెడ్డి, అంగిరేకుల పాండు తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డికి డిపాజిట్ కూడా రానివ్వొద్దు



కనగల్ : జి.యడవల్లిలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి



హాజరైన ప్రజలు

- నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్ : నల్లగొండను ఆగం చేసేందుకు వస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో డిపాజిట్ కూడా రానివ్వొద్దని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ మండల పరిధిలోని జి.ఎడవెల్లి, మదనాపురం, మార్తినేనిగూడెం, బచ్చన్నగూడెం, బోయినపల్లి, బుడుమర్లపల్లి, లచ్చుగూడెం, తిమ్మాజిగూడెం, తుర్కపల్లి, హైదలాపురం, ఎం గౌరారం, అమ్మగూడెం, కనగల్, కనగల్ ఎక్స్ రోడ్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ డబ్బు సంచులతో వస్తున్న కోమటిరెడ్డికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ధరణి పోర్టల్‌ను తొలగించి దళారి వ్యవస్థను పెంచడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నల్లగొండను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, సర్పంచులు కారింగు పార్వతమ్మ జానయ్య గౌడ్, బండమీది రాము, నాగులవంచ సులక్షణశేఖర్‌రావు, పులకారం యాదమ్మమారయ్య, గుండెబోయిన రామలచ్చయ్య, సింగం కోటేష్ ఎంపీటీసీలు పాలకూరి సైదులు, కర్నాటి పద్మజగత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీలు బుధవారం మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ సమక్షంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, జి. వెంకట్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, తండు నర్సింహగౌడ్, ఏనుగు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న పన్నాల గోపాల్‌రెడ్డి

నకిరేకల్ : తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నకిరేకల్‌లోని గీతా మందిరంలో నిర్వహిస్తున్నట్లు టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి తెలిపారు. నకిరేకల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్రజాస్వామిక కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఉద్యమకారులు, నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు ఏకం కావాలని కోరారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో టీజేఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పులి పాపయ్య, నాయకులు యానాల లింగారెడ్డి, వీరనాయక్, పల్లెబోయిన జానీ, నూక మల్లేష్, వంటిపాక సైదులు, శ్రీనివాస్, మాదగోని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించొద్దు



అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు బాలసుబ్రమణ్యం

మర్రిగూడ : సంబంధిత శాఖల అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించొద్దని మునుగోడు ఎన్నికల పరిశీలకుడు బాలసుబ్రమణ్యం అన్నారు. బుధవారం మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి, సరంపేట, రాంరెడ్డిపల్లి, మర్రిగూడ పోలింగ్ కేంద్రాలతోపాటు తిరగండ్లపల్లి వద్ద చెక్ పోస్టును ఆయన పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ జూటూరు తారకరామన్, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఎస్‌ఐ కె.రంగారెడ్డి, ఎంపీఓ యూసుఫ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్ పాల్గొన్నారు.

మరోసారి గెలిపిస్తే పెండింగ్ పనులు పూర్తిచేస్తా

- మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : మరోసారి తనను గెలిపిస్తే పెండింగ్‌లో పనులతోపాటు ప్రాజెక్టులను పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొట్టాల, మేటిచందాపురం, సరంపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. సరంపేట గ్రామంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా గృహలక్ష్మీ, బీసీబంధు, నూతన రేషన్‌కార్డులు ఎందుకు అర్హులకు అందించలేదని మహిళలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, కల్లు గీత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్, పార్టీ నాయకులు మునగాల నారాయణరావు, దంటు జగదీశ్వర్, మునగాల వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలతో ప్రతిఒక్కరికీ మేలు

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రతిఒక్కరికీ మేలు జరిగిందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు, దాసరిగూడెం, ఏపీ లింగోటం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, చెరుకు సుధాకర్, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఉప సర్పంచ్ ఓనల శంకర్‌రెడ్డి, శివ, కమ్మంపాటి వెంకటయ్య, భిక్షం, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు ఇస్తారి(70), పల్లపు బజారు(65), చింతల సైదులు(45) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, ఉయ్యాల నరేష్‌గౌడ్, జన్నపాల శ్రీను, నడింపల్లి గోపాలు, ఉడుగు పాండు, రూపని ఎల్లయ్య, రాచమల్ల వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

శాలిగౌరారం : పెర్కకొండారం సర్పంచ్ మాచర్ల మైసమ్మ కుమారుడు కృష్ణ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు యుగేంధర్‌రెడ్డి, గొర్రెల పెంపకందార్ల సంఘం జిల్లా డైరెక్టర్ నూక భద్రయ్యతోపాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బుధవారం నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ గందమళ్ళ అనంతలక్ష్మీరాములు, వార్డు సభ్యురాలు మంగదుడ్ల ఉమారాణి, నాయకులు బాలదేవ్, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సంద్యాల అంజిరెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని పరిశీలన చేయించుకోవాలి

మిర్యాలగూడ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కోసం చేసిన ఖర్చును ఈ నెల 19, 23, 28 తేదీల్లో ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలిస్తారని ఆర్డీఓ, ఆర్ఓ బి.చెన్నయ్య బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల ఖర్చుల రిజిస్టర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులతో పరిశీలన చేయించుకోవాలని సూచించారు.

సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలి

- నల్లగొండ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎన్నికల్లో గెలిపించాలని నల్లగొండ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫ్లోరోసిస్ విముక్తి కోసం, సాగునీటి కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులే అన్నారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసం, సొంత లాభం కోసం ఎన్నికల్లో నిలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పి తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌హాషం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండీ.సలీం, ఊట్కూరి నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మైల యాదయ్య, లింగయ్య, సైదాచారి, సరోజ, అశోక్ రెడ్డి, నగేష్, వెంకన్న, తరుణ్, శ్రీరంగం, రాములు, శంకర్ పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడం ఖాయం

నాంపల్లి : మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గానుగుపల్లి, మహ్మదాపురం, గట్టుమల్లేపల్లి, తుమ్మలపల్లి, రేవళ్ళి, మేళ్ళవాయి, ఫకీర్‌పూర్, సుంకిశాల, ముష్టిపల్లి, రాజ్యతండా గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డుపల్లి శేఖర్, చలమల కాంతారెడ్డి, పోగుల వెంకటరెడ్డి, శంకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల, గూడపూర్, చొల్లేడు, కిష్టాపురం గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం మునుగోడు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో పెంబళ్ల జానయ్య, కంభంపాటి నర్సింహ, బందారి యాదయ్య, వేముల నర్సింహ, జాజుల లింగయ్యలతో పాటు మరో 20 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో వేదాంతం గోపీనాథ్, సురిగి నర్సింహగౌడ్, రమేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మాదగాని సమక్షంలో బీజేపీలోకి

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు అక్కలాయిగూడెంకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నల్లగొండ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బుధవారం బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కృష్ణయ్య, మారుతీ, కొండల్, శ్రీను, సురేష్, రాము, లక్ష్మణ్, వినయ్‌కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముంత సైదులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సన్మానం



బాదం భిక్షపతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల: పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికై న చిట్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బాదం భిక్షపతిని బుధవారం ఆ సంఘం నాయకులు చిట్యాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రేబల్లి శరత్, ప్రధాన కార్యదర్శి బండ విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, సైదులుగౌడ్, యాదయ్య, వనజ తదితరులు పాల్గొన్నారు.